ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
13-08-2025,బుధవారం

# జగన్ కనుసన్నల్లోనే లిక్కర్ కొనుగోళ్లు!



## .ఎసిబి కోర్టుకు సమర్పించిన అనుబంధ ఛార్జిషీటు 2లో వెల్లడించిన సిట్

## .ఎపి లిక్కర్ స్కామ్ లో మాజీ సిఎం జగన్

**విజయవాడ, ఆగస్టు11:**ఎపి లిక్కర్ స్కామ్ లో మాజీ సిఎం జగన్ పాత్ర ఉందని స్పష్టం చేసింది.ఈ కథంతా ఆయన ఆదేశాలతో,ఆయన అనుమతి జరిగిందని వాదిస్తుంది.సోమవారం సిట్ అనుబంధ చార్జిషీట్2ను విజయవాడ ఎసిబి కోర్టుకు సమర్పించింది.ఈ నివేదికలో జగన్ కనుసన్నల్లోనే లిక్కరు కొనుగోళ్లు జరిగినట్లు ప్రస్తావించింది.ఆధారాలను నిందితులు పక్కా ప్రణాళికతో ధ్వంసం చేసినట్లు సిట్ గుర్తించింది.దీంతో మాజీ సిఎం జగన్ కు ఉచ్చుబిగుస్తుంది.అప్పటి ఇంటెలిజెన్స్ డిజి పిఎస్ఆర్ ఆంజనేయులుకు ఇందులో పాత్ర ఉన్నట్లు అనుబంధ ఛార్జ్ షీట్ లో పేర్కొంది.ఫోన్ నంబర్ల ఫోరెన్సిక్ విశ్లేషణలోనూ నిందితులమధ్య జరిగిన సంభాషణలు,సంక్షిప్త సందేశాలు,ఎప్పుడెప్పుడు ఎక్కడెక్కడ సమావేశమైందనేది సైతం బహిర్గతమైంది.ఎవరికి ఎంతెంత మద్యం ఆర్డర్లు ఇచ్చారనే వివరాలు తెలియజేసే ఓఎస్ అనుబంధ పత్రాలు మార్చేయడం,అందులోని వివరాలను ధ్వంసం చేయడంపై చర్చించేందుకు 2023 నవంబరు 2న వడ్డేశ్వరంలో కెసిరెడ్డి,రాజశేఖర్రెడ్డి,సత్యప్రసాద్,అప్పటి ఇంటెలిజెన్స్ డిజిపిఎస్ఆర్ ఆంజనయులు,బెవరేజెస్కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి,నాటి సిఎం కార్యదర్శి ధనుంజయరెడ్డి, ఓఎస్ కృష్ణమోహన్రెడ్డి కలుసుకున్నారని సిట్ తన నివే దికలో పేర్కొంది.గోవిందప్ప బాలాజీ ఫోన్ నంబరుతోనూ లొకేషన్ పరిశీలించగా 2023 సెప్టెంబరు 14న జూబ్లీహిల్స్ పెద్దమ్మగుడి సమీపంలోవైఎస్సార్సీ మాజీఎంపీవిజయసాయిరెడ్డి, అవినాష్,వెంకటేశ్నాయుడుతో గోవిందప్ప బాలాజీ ఉన్నారు.ఏ1గా ఉన్న రాజ్ కెసిరెడ్డి పిఎ మల్లేశ్ ఫోన్‌ను ఫోరెన్సిక్ విశ్లేషణ కోసం పంపగా ఎస్ఓఎండిస్టిలరీస్,బ్రూవరీస్ అధ్యక్షుడు దివాకరన్ తోజరిపిన సంభాషణలు బయటకువచ్చాయి.వీటి ఆధారంగా మద్యం కుంభకోణంలో రాజ్ కెసిరెడ్డి ప్రభావవంతమైన వ్యక్తిగా తేలింది. బూనేటి చాణక్య,విజయసాయి రెడ్డి బెదిరింపుల కారణంగా ముడుపులు చెల్లించాల్సి వచ్చిందని ఓంసన్స్ లిమిటెడ్ డిస్టిలరీలో పనిచేసే జయరాం ఫోన్ సంభాషణతో బయటపడింది.ఓంసన్స్ ఉన్నత కార్యనిర్వాహకులతో జయరాంచేసిన వాట్సప్ చాట్లను పునరుద్ధరించగా నిందితుల ఒత్తిడి కారణంగా వారికిభారీ మొత్తంలో నగదు ఎలా అందజేశారోతేలింది.రాజ్‌కెసిరెడ్డి, అతని సహచరుల నుంచి ముడుపుల స్వీకరణ,ఆర్థిక అవకతవకలు, ముడుపులు దాచడానికి ప్రయత్నించారు.అంతే కాకుండా అధికారిక మద్యం సరఫరా ఆర్డర్లను తారుమారు చేసేందుకు,నాశనం చేయడానికివ్యూహాల పై చర్చించడానికి తాడేపల్లిలో 2024 జనవరిలోసమావేశాలు నిర్వహించారు.ఈ సమావేశాలకు ధనుంజయ రెడ్డి హాజరైనట్లు సెల్డవర్ డేటా,సాక్షుల వాంగ్మూలాల ద్వారా నిర్ధరించారు. ప్రభుత్వ రికార్డులను తారుమారు చేసేందుకు >>2



# ట్రంప్ కు చెక్ పెట్టేందుకు పావులు కదుపుతున్న మోదీ

**న్యూఢిల్లీ,ఆగస్టు 13:**రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దని ఆంక్షలు.ఆ వెంటనే అదనపు టారీఫ్ లతో భారత్ దోస్తీకి మంగళం పాడారు అమెరికా అధ్యక్షుడు ట్రంప్. ఇవి ఈ నెల 27 నుంచి అమలు కానున్నాయి.అయితే ఈ టారీఫ్ లను భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది.దీనికి రష్యా, చైనాలు తమ మద్దతు తెలిపాయి. అయితే భారత్ టారీఫ్ ల గురించి చర్చలకు రెడీగా వున్నా.ట్రంప్ మాత్రం అవకాశం లేదని తేల్చి చెప్పేశారు. మరోవైపు చైనాకు మాత్రం సుంకాలపై మరో 90 రోజులు విరామం ప్రకటించారు. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటు చేసుకుంది.ట్రంప్ కు చెక్ పెట్టేందుకు పావులు కదుపుతున్న మోదీ ట్రంప్ కు చెక్ పెట్టేందుకు పావులు కదుపుతున్న మోదీ యూఎస్,భారత్ ల మధ్య నెలకున్న వాణిజ్య ఉద్రిక్తత భారత ప్రధాని మోదీ అమెరికా పర్యటించేందుకు సిద్ధమయ్యారని తెలుస్తోంది.వచ్చే నెలలో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాలకు ఆయన హాజరుకానున్నారని అధికార వర్గాలు తెలిపాయి.ఇదే సమయంలో అదనపు సుంకాలు,దాని వలన యూఎస్, >>2

# ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం.. మైనర్ బాలికపై అత్యాచారం

**హైదరాబాద్,ఆగస్టు 13:**బాలానగర్‌లో ఘోరమైన ఘటన వెలుగులోకి వచ్చింది.ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమైన మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన 21ఏళ్ల యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ విషయాన్ని బాలానగర్ సీఐ,టి.నర్సింహరాజు మీడియాకు వెల్లడించారు. సీఐ తెలిపిన వివరాలప్రకారం,జోగులాంబగద్వాల జిల్లా వాసి హరికృష్ణ (21) డిగ్రీ పూర్తిచేసి ఖాళీగా ఉంటూ సోషల్ మీడియా ద్వారా పరిచయాలు పెంచు కుంటున్నాడు.ఐదునెలల క్రితం కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన,ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న 16ఏళ్ల మైనర్‌బాలికతో ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం ఏర్పడింది.మొదటసాదాసీదా చాటింగ్‌తో మొదలైన ఈపరిచయం,కొద్ది కాలంలో సన్నిహితంగా మారింది.ఈ క్రమంలో జూన్‌నెలలో హరికృష్ణ,బాలికను ఐడీపీఎల్ టౌన్ షిప్ ప్రాంతానికి రమ్మనిపిలిచాడు.అమాయకంగా అతని మాటనమ్మి అక్కడకు వెళ్లిన బాలికను నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు.వైద్యులు పరీక్షలు జరిపి ఆమెగర్భవతి అని తేల్చారు ఈవిషయం ఎవరికీ చెప్పవద్దని బెదిరించాడు.ఆ తరువాత కూడాపలు సందర్భాలలో బాలికను వివిధ ప్రదేశాలకు పిలిచిఅత్యాచారానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.ఇటీవల బాలిక ఆరోగ్యం బాగోలేక వాంతులు చేయడం,



అలసటతో ఉండడం గమనించిన తల్లిదండ్రులు ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లారు.అక్కడ వైద్యులు పరీక్షలు జరిపి ఆమె గర్భవతి అనితేల్చారు.షాక్ కు గురైన తల్లిదండ్రులు కారణం అడగగా,కన్నీటి పర్యంతమై బాలిక,హరికృష్ణ తనపై లైంగిక దాడి చేసిన విషయాన్ని వివరించింది.తక్షణమే తల్లిదండ్రులు బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి వాంగ్మూలం,వైద్య నివేదికల ఆధారంగా పోలీసులు హరికృష్ణపై పాస్కో చట్టం,అత్యాచారం కేసులు నమోదు చేసి శోధన ప్రారంభించారు.చివరికి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# తెలంగాణాలో భారీవర్ష సూచనలు

**హైదరాబాద్, ఆగస్టు 13:**తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలు మరింత ముమ్మరంగా మారనున్నాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.రాబోయే నాలుగు రోజులపాటు రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర నీటిపారుదల శాఖపై పర్యవేక్షణ బాధ్యతలు మరింత పెరిగాయి.ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి,వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో అన్ని విభాగాల అధికారులకు ఆయన ముఖ్య ఆదేశాలు జారీ చేశారు.ముఖ్యంగా ఇరిగేషన్ విభాగం అధికారులు పూర్తిగాఅప్రమత్తంగా ఉండాలని,ఎలాంటి పరిస్థితి ఎదురైనా వెంటనే స్పందించేలా సిద్ధంగా ఉండాల నిస్పష్టంగా తెలిపారు.వర్షాల ప్రభావంతో నీటిమట్టం పెరుగుతున్న సందర్భంలో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులు, ఆనకట్టలు,కాలువలు,చెరువులపైనిఘా పెంచాలని మంత్రి ఉత్తమ్ ఆదేశించారు.వర్షాల ప్రభావంతో నీటి మట్టం పెరుగుతున్న సందర్భంలో ఎక్కడైనా విపత్తు సూచనలు కనిపిస్తే వెంటనే జిల్లామరియు రాష్ట్ర స్థాయి అధికారులకు సమాచారం అందించి



అవసరమైనచర్యలు చేపట్టాల నిసూచించారు.క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించడం ద్వారా పరిస్థితులను నియంత్రణలో ఉంచవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. వర్షాల తీవ్రతకారణంగా ఏ విభాగానికీ సెలవులు ఉండవని,అందరూ విధుల్లో ఉండి సమన్వయంతో పనిచేయాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టంచేశారు.ముఖ్యంగా జిల్లాల కలెక్టర్లతో పాటు ఇరిగేషన్,రెవెన్యూ, పోలీస్,విద్యుత్ వంటిఅన్ని విభాగాలు సమన్వయంచేసుకుంటూ ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈచర్యల కోసంనీటిపారుదల శాఖ చీఫ్ సెక్రటరీరాహుల్ బొజ్జా,స్పెషల్ సెక్రటరీ జీవన్ పాటిల్,జాయింట్ సెక్రటరీ కె.శ్రీనివాస్, ఈఎన్సీ అంజాద్ హుస్సేన్ మరియు జిల్లాల సీఈలకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. వారు తక్షణమే తమ పరిధిలోని ప్రాజెక్టుల వద్ద సిబ్బంది, పరికరాలు, అత్యవసర వాహనాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు.బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలనిరాష్ట్ర ప్రజలకు కూడా మంత్రి విజ్ఞప్తి చేశారు. వర్షాలు ఎక్కువగా కురిసే ప్రాంతాల్లో అనవసరంగా చెరువులు, కాలువలు, వాగులు వంటి ప్రదేశాలకు దూరంగా ఉండాలని సూచించారు. విపత్తు పరిస్థితుల్లో అధికారుల సూచనలను పాటించడమే >>2



# బెట్టింగ్ యాప్స్ కేసులో విచారణకు హాజరైన మంచులక్ష్మి

**హైదరాబాద్, ఆగస్టు 13:** బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్‌కేసులో విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో,టాలీవుడ్‌నటి మంచులక్ష్మి ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) కార్యాలయానికి హాజరయ్యారు.ఈరోజు ఉదయం ఆమె హైదరాబాద్‌లోని ఈడీరీజినల్ కార్యాలయానికి చేరుకొని విచారణాధికారుల ముందు హాజరయ్యారు.ఈ కేసులో పలుసినీ,క్రీడా ప్రముఖుల పేర్లు వెలుగులోకి రావడంతో,దర్యాప్తు వేగవంతం అయ్యింది ఇతర డిజిటల్‌ప్లాట్ ఫారమ్‌లలో ప్రచారం చేయడానికి బెట్టింగ్‌యాప్ ల ద్వారా కోట్లరూపాయల లావాదేవీలు జరిగాయని, వాటికి సంబంధించిన నిధుల మార్పిడి విదేశీఖాతాలకు మళ్లించ బడిందని ఈడీకి సమాచారం అందింది. >>2

# తగ్గుముఖం పట్టిన బంగారం ధరలు



**న్యూఢిల్లీ, ఆగస్టు13:** గత మూడు రోజుల నుంచి బంగారంధరలు తగ్గుముఖం పట్టాయి.బంగారం బార్లదిగుమతుల పై అమెరికా సుంకాలు విధించబోతుందనే వార్తలతో బులియన్ మార్కెట్లో ధరలు ఆమధ్య ఒక్కసారిగా పెరిగాయి.అయితే ట్రంప్ ఎటువంటి సుంకాలు విధించడంలేదని చెప్పడంతో పసిడి ధరలు ఒక్కసారిగా పతనమయ్యాయి.మీద సుంకాలు లేకపోవడంతో పెట్టుబడిదారులు బంగారం నుంచి తమ పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు.ఇతర ఆస్తుల వైపు వాటిని మళ్లించారు.ఈ నేపథ్యంలో బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి.ఈ రోజు 100 గ్రాముల ధర రూ.100 తగ్గింది.భారత్అమెరికా దేశాల మధ్య సుంకాల వార్ దెబ్బకి బంగారం ధరల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి.ఆగస్టు తొలి వారంలో 10గ్రాముల ధర దాదాపు రూ.6 వేలకు పైగానే పెరిగింది.తాజాగా పసిడి నేల చూపులు చూస్తోంది.వచ్చే పండుగ సీజన్ నేపథ్యంలో ధరలుఇంకా తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.బుధవారం బంగారం ధరలు పరిశీలిస్తే..24 క్యారట్ల గ్రాము బంగారం రూపాయి తగ్గింది. ప్రస్తుతం గ్రాము బంగారం ధర రూ.10,139 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారట్ల గ్రాము బంగారం ధర 9,294 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 18 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.7,604 వద్ద ట్రేడ్ అవుతోంది.100గ్రాముల 24క్యారెట్ల బంగారం రూ.100తగ్గిరూ.10,13,900 >>2



# 'గూగుల్ పిక్సెల్ 8ఎ' పై భారీ ఆఫర్

**హైదరాబాద్,ఆగస్టు 13:**కొత్త స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది నిజంగా శుభవార్త. ప్రముఖ టెక్ కంపెనీ గూగుల్ నుంచి వచ్చిన తాజా మోడల్ పిక్సెల్ 8ఎ ఇప్పుడు ఆకర్షణీయమైన ధరకు లభిస్తోంది. ఫ్లిప్‌కార్ట్ ప్రకటించిన ఈ ఆఫర్‌తో,మార్కెట్లో అత్యుత్తమ ఫీచర్లతో ఉన్న ఈ స్మార్ట్‌ఫోన్‌ను ఊహించని తక్కువ ధరకే సొంతం చేసుకోవచ్చు.సాధారణంగా గూగుల్ పిక్సెల్ 8ఎ (128 వేరియంట్) మార్కెట్లో ధరరూ.52,999.అయితే,ఫ్లిప్‌కార్ట్ ప్రస్తుతం ఏకంగా రూ.15,000 ఫ్లాట్ డిస్కౌంట్ అందిస్తోంది.దీంతో ఈ ఫోన్ ధర రూ.37,999కు తగ్గింది.ఫ్లిప్‌కార్ట్ ఆఫర్‌కు తోడు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్ కార్డు ఈఎంఐ లావాదేవీల ద్వారా కొనుగోలు చేసే కస్టమర్లకు మరొక రూ.7,000 తగ్గింపు లభిస్తుంది.ఈ రెండు ఆఫర్లను కలిపితే, పిక్సెల్ 8ఎ ధర కేవలం రూ. 30,999కు చేరింది.సదుపాయం కొనుగోలుదారుల సౌలభ్యం కోసం ఫ్లిప్‌కార్ట్, ఎంపిక చేసిన బ్యాంక్ క్రెడిట్ కార్డులపై ఆరు నెలల నోకాస్ట్ సదుపాయం అందిస్తోంది.దీని ద్వారా కస్టమర్లు వడ్డీ లేకుండా సులభంగా చెల్లింపులు చేయవచ్చు.మీ పాత స్మార్ట్‌ఫోన్‌ను ఎక్స్‌చేంజ్ చేయడం ద్వారా,గరిష్టంగా రూ.33,000 వరకు అదనపు తగ్గింపు పొందవచ్చు.ఈ విలువ మీ పాత ఫోన్ బ్రాండ్, మోడల్, కండిషన్‌పై ఆధారపడి ఉంటుంది.పాత ఫోన్ మంచి కండిషన్‌లో ఉంటే,కొత్త పిక్సెల్ 8ఎను మరింత తక్కువ ధరకు సొంతం చేసుకోవచ్చు.గూగుల్ పిక్సెల్ 8ఎ స్మార్ట్‌ఫోన్ అద్భుతమైన ఫీచర్లతో వినియోగదారులను ఆకట్టుకుంటోంది.ఈ ఫోన్‌లో 6.1 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ప్లస్ డిస్‌ప్లే, 120 హెచ్‌జడ్ రిఫ్రెష్ రేట్, 2,000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ ఉన్నాయి.డిస్‌ప్లే రక్షణ కోసం కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 3ని ఉపయోగించారు.

# యూపీలో ఊపందుకున్న రాజకీయాలు 40 మంది ఎమ్మెల్యేల సమావేశం

**లక్నో,ఆగస్టు13:** యూపీ లోని యోగి ప్రభుత్వంలో మార్పులు జరగనున్నాయా.అక్కడి బీజేపీ పార్టీలో నేతలు మారనున్నారా అంటే.అవకాశం ఉందని చెబుతున్నారు.అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగా అక్కడి ఠాకూర్ వర్గానికి చెందిన నలభై మంది ఎమ్మెల్యేలు,ఇతర నాయకులు కలవడమే ఇందుకు నిదర్శనమని చెబుతున్నారు.యూపీలో యోగి ప్రభుత్వం వచ్చాక,దాదాపు ఎనిమిది ఏళ్ళ తర్వాత ఠాకూర్ నేతలందరూ సమావేశం అవడం ఇదే మొదటి సారి.వీరందరూ లక్నో లోని అవధ్ అనే హోటల్ లో కలిశారు.అంతే కాదు అందరికీ కలిపి కుటుంబ్ అనే పేరు తోనే ఒక వాట్సాప్ గ్రూప్ కూడా పెట్టుకున్నారు.బీజేపీ ఎమ్మెల్సీ జైపాల్ సింగ్ వ్యాస్,కుందర్కి ఎమ్మెల్యే ఠాకూర్ రాంవీర్ సింగ్ దీనికి ముఖ్య కారణమని తెలుస్తోంది.ఈ సమావేశానికి చెందిన పోస్టర్ లో కూడా వీరిద్దరి చిత్రాలే ప్రముఖంగా న్నాయి.పైకిమాత్రం ఇదొక కుటంబ సమావేశంయూపీకి చెందిన నలభై మంది ఎమ్మెల్యేలు ఈ సమాశంలో పాల్గొన్నారు. ఇందులో ఒకరిద్దరు మినహా మిగతా వారందరూ ఠాకూర్ అంటూ యూపీలో క్షత్రియ వర్గానికి చెందిన వారు. ఇందులో ఎమ్మెల్యేలందరినీ ఘనంగా సత్కరించారు. దాంతో పాటూ మహారాణా ప్రతాప్, పెద్ద ఇత్తడి త్రిశూలాలను బహుమతిగా ఇచ్చారు. బయటకు చెప్పడానికి దీనిని ఠాకూర్ రాంవీర్ పుట్టిన రోజు అని చెబుతున్నారు. ఇదొక కుటంబ సమావేశం అంటున్నారు. కానీ వెనుక మరో పరమార్థం ఉందని అంటున్నారు.యోగి నేతృత్వంలో అంతా సైలెంట్.చాలా కాలంగా యూపీ రాజకీయాల్లో తమ బలాన్ని చాటుకోవాలని అక్కడి ఠాకూర్ లు భావిస్తున్నారు. వీళ్ళు చాలా మందే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లాంటి పదవుల్లో ఉన్నా పెద్దగా చెప్పుకోవడానికి లేదు అన్నట్టు ఉంది వారి



పరిస్థితి. యోగి నేతృత్వంలో అంతా సైలెంట్ గా ఉండాల్సిందే. అయితే ఇప్పుడు మరికొన్ని రోజుల్లో యోగి మంత్రి వర్గ విస్తరణ చేసే అవకాశంతో పాటూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడి నియామకం కూడా చేపట్టనున్నారు. ఇవి ఠాకూర్ నేతలకే దగ్గాలన్నది వారి ఆశ. దాని కోసమే ఈ ప్రత్యేక సమావేశం అని చెబుతున్నారు. యూపీలో వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న మొదటిరోజునే ఈ మీటింగ్ అవడంతో..కన్ఫర్మ్ గా పదవుల కోసమే అని అంటున్నారు.ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ లు 'కుటుంబ పరివార్ దీంతో పాటూ ఠాకూర్ లందరూ ఏకమవ్వడం కూడా ముఖ్యమని వారు భావిస్తున్నారు. అందుకే లక్నోలో జరిగిన కుటుంబ్ మీటింగ్ కు అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు కూడా హాజరయ్యారు. ఎస్పీ నుంచి బహిష్కరించబడిన ఎమ్మెల్సీ రాకేష్ ప్రతాప్ సింగ్, ఎమ్మెల్యే అభయ్ సింగ్, బీఎస్పీ ఎమ్మెల్యే ఉమా శంకర్ సింగ్, బీజేపీ ఎమ్మెల్యే అభిజీత్ సంగ, ఎమ్మెల్సీ శైలేంద్ర ప్రతాప్ సింగ్ సహా 40 మందికి పైగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు'కుటుంబ పరివార్థ సమావేశానికి హాజరయ్యారు. ఈ క్షత్రియ ఎమ్మెల్యేల సమావేశానికి బిజెపి ఎమ్మెల్సీ జైపాల్ సింగ్ వ్యాస్, కుందర్కి ఎమ్మెల్యే ఠాకూర్ రాంవీర్ సింగ్..పిలుపునిచ్చినప్పటికీ..గౌరీగంజ్‌కు చెందిన ఎస్పీ తిరుగుబాటు ఎమ్మెల్యే రాకేష్ ప్రతాప్ సింగ్, గోసాయిగంజ్‌కు చెందిన అభయ్ సింగ్ తెర వెనుక ముఖ్యమైన పాత్ర పోషించారని చెబుతున్నారు.అయినా గాని ఉత్తరప్రదేశ్ దాదాపు 18కోట్ల జనాభా కలిగి ఉంది. ఇది భారతదేశంలో పెద్దరాష్ట్రము మాత్రమే కాదు. ప్రపంచంలోనే జనాభా పరంగా ఉత్తరప్రదేశ్ కంటే పెద్ద దేశాలు 5 మాత్రమే ఉన్నాయి.యోగి ఆదిత్యనాథ్ ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి. యోగి ఆదిత్యనాథ్ (జననం అజయ్ మోహన్ బిష్త్; 5 జూన్ 1972) ఒక భారతీయ హిందూ సన్యాసి మరియు రాజకీయ నాయకుడు, ఉత్తరప్రదేశ్ యొక్క 22వ మరియు ప్రస్తుత ముఖ్యమంత్రిగా 19 మార్చి 2017 నుండి పదవిలో ఉన్నారు.

# జగన్ కనుసన్నల్లోనే లిక్కర్ కొనుగోళ్లు!

>> ప్రణాళికరూపకల్పన, అమలులో ఆయన ప్రమేయంఉంది. వైఎస్సార్సీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి మద్యం ముడుపులు పొందిన వారిలో ఉన్నారని తేలింది. వైఎస్సార్సీ తరఫున ఎన్నికల్లో డబ్బులను పంచేందుకు రాజ్ కెసిరెడ్డి నుంచి లంచాలు స్వీకరించారని సిట్ తన నివేదికలో తెలిపింది.మద్యం వ్యాపారం విషయంలో సత్యప్రసాద్ రాజ్ కెసిరెడ్డి,వాసుదేవరెడ్డి సంబంధం కలిగి ఉన్నట్లు ఫోన్ల కాల్డేటా,సంక్షిప్త సందేశాలు రుజువు చేశాయి.మరో సందేశంలో ధనుంజయరెడ్డికి వాసుదేవరెడ్డి, వెంకట సత్యప్రసాద్కి మధ్య జరిగిన సంభాషణ ప్రధానంగా వెలుగుచూసింది.ఫోన్ నంబరు ఆధారంగా ధనుంజయరెడ్డి లొకేషన్లను పరిశీలించగా 2023 జులై 1న సైమన్ ప్రసన్న,పురుషోత్తం వరుణ్కుమార్,పైలా దిలీప్ తో హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 56లో సమావేశమైనట్లు తేలింది.అదే రోజు హైదరాబాద్లోని జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 72 లో వైఎస్సార్సీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి,పురుషోత్తం వరుణ కుమార్,ముప్పిడి అవినాష్రెడ్డి, బూనేటి చాణక్యలను ఆయన కలిసినట్లు తేలింది. పెళ్లకూరు కృష్ణమోహన్రెడ్డి 2023 ఆగస్టు 6న హైదరాబాద్లోని మెహదీపట్నం,ఆసిఫ్ నగర్ ప్రాంతంలో వెంకటేశ్ నాయుడుతో కలిసి ఉన్నట్లు స్పష్టమైంది. సరిగ్గా అదేరోజు హైదరాబాద్లోని రేతిబౌలిలో బూనేటి చాణక్యతో ఉన్నారు.మద్యం వ్యాపారం విషయంలో సత్యప్రసాద్ రాజ్ కెసిరెడ్డి,వాసుదేవరెడ్డి సంబంధం కలిగి ఉన్నట్లు ఫోన్ల కాలేటా,సంక్షిప్త సందేశాలు రుజువు చేశాయి.మరో సందేశంలో ధనుంజయరెడ్డికి వాసుదేవరెడ్డి,వెంకట సత్యప్రసాద్కి మధ్య జరిగిన సంభాషణ ప్రధానంగా వెలుగుచూసింది.ఫోన్ నంబరు ఆధారంగా ధనుంజయరెడ్డి లొకేషన్లను పరిశీలించగా 2023 జులై 1న సైమన్ ప్రసన్న,పురుషోత్తం వరుణ్ కుమార్,పైలా దిలీప్ తో హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 56లో సమావేశమైనట్లు తేలింది.హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 72లో వైఎస్సార్సీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, పురుషోత్తం వరుణ్ కుమార్,ముప్పిడి అవినాష్ రెడ్డి,బూనేటి చాణక్యలను ఆయన కలిసినట్లు తేలింది.పెళ్లకూరు కృష్ణమోహన్రెడ్డి 2023 ఆగస్టు 6న హైదరాబాద్లోని మెహదీపట్నం,ఆసిఫ్ నగర్ ప్రాంతంలో వెంకటేశ్ నాయుడుతో కలిసి ఉన్నట్లు స్పష్టమైంది.సరిగ్గా అదేరోజు హైదరాబాద్లోని రేతిబౌలిలో బూనేటి చాణక్యతో ఉన్నారు. ఈ వ్యవహారంలో జగన్ కీలకంగా వ్యవహరించారని పేర్కొన్నారు.

# ట్రంప్ కు చెక్ పెట్టేందుకు పావులు కదుపుతున్న మోదీ

>> భారత్ ల మధ్య నెలకున్న వాణిజ్య ఉద్రిక్తత పరిష్కారానికి మోదీ..ట్రంప్ తో భేటీ అయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. అంతే కాదు ఐరాస సమావేశాలకు హాజరయ్యే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ తో కూడా భారత ప్రధాని సమావేశం అవుతారు. రీసెంట్ గా వీరిద్దరూ ఫోన్ లో సంభాషించుకున్నారు. అప్పుడే కలిసి డైరెక్ట్ గా మాట్లాడుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ లో న్యూయార్క్ లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశం జరగనుంది.చైనాలోని తియాంజిన్ నగరంలో ఈ సదస్సు అయితే దీని కన్నా ముందు భారత ప్రధాని మోదీ చైనాలో పర్యటించనున్నారు.మోదీషాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు చైనాలో పర్యటించనున్నారు.ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు చైనాలోని తియాంజిన్ నగరంలో ఈ సదస్సు జరగనుంది.గల్వాన్ ఘర్షణల తర్వాత ప్రధాని మోదీ చైనాలో పర్యటించడం ఇదే మొదటిసారి.గతంలో ప్రధాని మోదీ,చైనా అధ్యక్షుడు జెన్ పింగ్ రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సులో చివరిసారిగా కలుసుకున్నారు.ఇప్పుడు ఈ సమావేశంలో ఇరు దేశాల సరిహద్దు వివాదాలు, వాణిజ్యం,ఉగ్రవాద నిర్మూలన వంటి కీలక అంశాలపై చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది.అమెరికా ఆధిపత్యాన్ని సవాల్ చేస్తున్న చైనా టారీఫ్ ల విషయంలో భారత్ కు చైనా సపోర్ట్ చేస్తోంది.భారత్ కన్నా ముందు ఈ అత్యధిక సుంకాలకు చైనా పెద్ద బాధిత దేశం. ఆ దేశంపై ఏకంగా 125 శాతం టారీఫ్ లతో విరుచుకుపడ్డారు ట్రంప్. వరుసగా రెండు సార్లు 90 రోజుల విరామం ప్రకటించినప్పటికీ ఎప్పటికైనా చైనా వీటికి బలవ్వల్సిందే. అసలే అమెరికా ఆధిపత్యాన్ని సవాల్ చేస్తున్న చైనా వీటిని ఒప్పుకోవడానికి ఏంత మాత్రం సిద్ధంగా లేదు.దీనికి తోడు ఇప్పుడు భారత్, రష్యా వంటి దేశాలు కూడా యాడ్ అయ్యాయి. ఈ నేపథ్యంలో భారత ప్రధాని మోదీ వరుసగా చైనా,యూఎస్ పర్యటనలు టారీఫ్ ల విషయంలో పెద్ద ఎఫెక్ట్ నే చూపించనుందని అంటున్నారు విశ్లేషకులు.పక్కా ప్లాన్ ప్రకారమే మోదీ పావులు కదుపుతున్నారని చెబుతున్నారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు చెక్ పెడతారని అంటున్నారు.

# తెలంగాణాలో భారీవర్ష సూచనలు

>> మార్గమని ఆయన గుర్తు చేశారు. ఈ చర్యలతో వర్షాల ప్రభావాన్ని తగ్గించి, ప్రాణ నష్టం, ఆస్తి నష్టం నివారించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో వర్షాల తీవ్రత మరింత పెరిగే అవకాశముండటంతో, ముందస్తు చర్యలే రాష్ట్రాన్ని కాపాడగలవని ఆయన హితవు పలికారు.

# బెట్టింగ్ యాప్స్ కేసులో విచారణకు హాజరైన మంచులక్ష్మి

>> ఈ యాప్‌లను సోషల్ మీడియాలో,యూట్యూబ్ ఛానెళ్లలో,ఇతర డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో ప్రచారం చేయడానికి పలువురు ప్రముఖులను ఉపయోగించినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు.ఈ జాబితాలో టాలీవుడ్ నటులు,క్రీడాకారులు,సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఉన్నట్లు సమాచారం.

# తగ్గుముఖం పట్టిన బంగారం ధరలు

>> వద్ద ట్రేడ్ అవుతోంది.అలాగే 22 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.100 తగ్గి రూ.9,29,400 వద్ద ట్రేడ్ అవుతోంది.18 క్యారట్ల బంగారం ధర రూ.100 తగ్గి 100 గ్రాములు రూ.7,60,400 వద్ద ట్రేడ్ అవుతోంది.వివిధ నగరాల్లో పసిడి ధరలు విజయవాడ విషయానికి వస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,01,390 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.92,940 పలుకుతోంది.ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.76,040 గా నమోదైంది. చెన్నైలో బంగారం ధరలను పరిశీలించినట్లయితే 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,01,390 దగ్గర ట్రేడ్ అవుతోంది.

# బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి బాలకృష్ణ శంకుస్థాపన



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో వైద్య రంగానికి ఒక కీలకమైన అడుగు పడింది. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి మరియు క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ నిర్మాణానికి ట్రస్ట్ ఛైర్మన్, టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శుభారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన భూమి పూజ నిర్వహించి, ఆసుపత్రి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణతో పాటు నారా బ్రహ్మణి, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, పలువురు ప్రజాప్రతినిధులు మరియు వైద్య రంగ ప్రముఖులు పాల్గొన్నారు.ఆసుపత్రి నిర్మాణాన్ని మూడు దశల్లో పూర్తి చేయనున్నారు.అమరావతిలోని నేలపాడు నుంచి అనంతవరం వెళ్లే ఈ7 రహదారి సమీపంలో ఈ ఆధునిక క్యాన్సర్ ఆసుపత్రి నిర్మించబడనుంది. మొత్తం 21 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆసుపత్రి నిర్మాణాన్ని మూడు దశల్లో పూర్తి చేయనున్నారు. తొలి దశలోనే 500 పడకల సామర్థ్యంతో విస్తృతమైన ఆంకాలజీ (క్యాన్సర్ చికిత్స) సేవలు అందించనున్నారు. ఈ దశలోనే ఆధునిక వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడానికి రూ. 750 కోట్ల భారీ పెట్టుబడిని వినియోగించనున్నారు. రెండో దశలో ఆసుపత్రి పడకల సంఖ్యను 1,000కు పెంచే ప్రణాళిక ఉంది.అలాగే,రోగులకు మరింత విస్తృతమైన చికిత్సా సదుపాయాలు, పరిశోధన కేంద్రాలు, ప్రత్యేక వైద్య విభాగాలను ఏర్పాటు చేయనున్నారు. మూడో దశలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పూర్తి స్థాయి క్యాన్సర్ ఇన్స్టిట్యూట్‌గా అభివృద్ధి చేయడం లక్ష్యం. 2028 నాటికి తొలి దశ పనులు పూర్తవుతాయని బాలకృష్ణ ప్రకటించారు. ఈ ఆసుపత్రి నిర్మాణం పూర్తయితే, అమరావతి మాత్రమే కాకుండా ఆంధ్రప్రదేశ్ అంతటా, పొరుగు రాష్ట్రాల రోగులకు కూడా ఉన్నత ప్రమాణాల క్యాన్సర్ చికిత్స అందుబాటులోకి రానుంది. అంతేకాకుండా, ఆధునిక పరికరాలు, నిపుణ వైద్యుల బృందం, పరిశోధన కేంద్రం ద్వారా క్యాన్సర్ నిర్ధారణ మరియు చికిత్సలో కొత్త దారులు తెరవబడతాయి.ఆధునిక సేవలు అందించడమే లక్ష్యంగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి ఇప్పటికే హైదరాబాద్‌లో విశ్వసనీయ వైద్యసేవలు అందిస్తోంది. అమరావతిలో కొత్త ఆసుపత్రి స్థాపన ద్వారా క్యాన్సర్ చికిత్సను మరింత విస్తృతం చేసి, రోగులకు సమీప ప్రాంతంలోనే ఆధునిక సేవలు అందించడమే లక్ష్యంగా ట్రస్ట్ పనిచేస్తోంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, వైద్య నిపుణులు ఈ ప్రాజెక్ట్ వల్ల రాష్ట్ర ఆరోగ్యరంగం మరింత బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల రోగులకు పెద్ద నగరాలకు వెళ్లకుండా, సమీపంలోనే సమగ్ర క్యాన్సర్ చికిత్స అందుబాటులోకి రావడం ఒక పెద్ద ప్రయోజనమని అన్నారు. ఈ నిర్మాణ ప్రాజెక్ట్ పూర్తి అయిన తర్వాత, అమరావతిని ఆరోగ్యరంగంలో ఒక ప్రధాన కేంద్రంగా మార్చడంలో ఇది కీలక పాత్ర పోషించనుంది. ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందించడమే కాకుండా, వైద్య పరిశోధనలకు కూడా ఇది ఒక ప్రధాన వేదికగా నిలుస్తుంది.

# టి.జి చార్జీల పెంపుపై ఆర్టీసీ క్లారిటీ




**హైదరాబాద్,ఆగస్టు 13:**సర్వీసుల్లో ఎలాంటి చార్జీల పెంపు జరగలేదని,కేవలం ప్రత్యేక బస్సుల్లో మాత్రమే నిర్దిష్ట చార్జీలు వసూలు చేసినట్లు టీజీఎస్ఆర్టీసీ తెలిపింది.ఇటీవల సోషల్ మీడియా,కొన్ని వార్తా వేదికల్లో రాఖీ పండుగ కారణంగా ఆర్టీసీ బస్సుల టికెట్ ధరలు పెరిగాయి"అనే ప్రచారం విస్తృతంగా జరుగుతోంది.దీనిపై టీజీఎస్ ఆర్టీసీ స్పందిస్తూ,రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం ఈ నెల 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నడిచిన ప్రత్యేక బస్సుల్లో మాత్రమే చార్జీలు సవరించామని,మిగిలిన అన్ని రెగ్యులర్ సర్వీసుల్లో సాధారణ ఛార్జీలే వసూలు చేసినట్లు పేర్కొంది.రాఖీ పండుగ కోసం ప్రత్యేక బస్సులు ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, రాఖీపండుగ సందర్భంగా టీజీఎస్ ఆర్టీసీ మొత్తం4,650 ప్రత్యేక బస్సులను నడిపింది.ఈ నెల 7న 407, 8న 960,రాఖీ పండుగ(9న) నాడు1,570,10న781,11న932 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది.ఈ స్పెషల్ బస్సులు మినహా మిగతా బస్సుల్లో సాధారణ చార్జీలే అమల్లో ఉన్నాయి.ప్రస్తుతం సంస్థలో 9500 పైగా బస్సులు సేవలందిస్తున్నాయి.అందులో కొన్నింటినే స్పెషల్ సర్వీసులుగా రద్దీ రూట్లలో నడపడం జరిగింది.ప్రధాన పండుగులైన సంక్రాంతి,దసరా, రాఖీపౌర్ణమి,వినాయక చవితి,ఉగాది,తదితర సందర్భాల్లో ప్రజలకు రవాణాపరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీయాజమాన్యం నడుపుతోంది. ప్రయాణికుల రద్దీ మేరకు హైదరాబాద్ సిటీ బస్సులను కూడా జిల్లాలకు తిప్పుతుంది.9500 పైగా బస్సులలో కొన్నింటినే స్పెషల్ సర్వీసులు తిరుగు ప్రయాణంలో స్పెషల్ బస్సుల్లో ప్రయాణికుల రద్దీఏమాత్రం లేనప్పటికీ.రద్దీ ఉన్న రూట్లలో ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఖాళీ బస్సులను త్వరతగతిన సంస్థ వెనక్కి తెప్పిస్తుంది.ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులు,నిర్వహణ మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది.ఈ జీవో ప్రకారం స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులు,నిర్వహణ మేరకు టికెట్ ధరలను 50శాతం వరకు సవరించుకునే వెసులు బాటును సంస్థకు కల్పించింది.స్పెషల్‌బస్సులకు చార్జీల సవరణ అనవాయితీగా జరిగేదే.పండుగల సమయాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో చార్జీల సవరణ అనేది జీవో ప్రకారం 22 ఏళ్లుగా కొనసాగుతోంది.పండుగ రద్దీ రోజుల్లో స్పెషల్ బస్సులుమినహా,సాధారణ రోజుల్లో యథావిధిగా సాధారణ టికెట్ ధరలే అమల్లో ఉంటాయి.ఇది సంస్థలో సంప్రదాయంగా కొనసాగుతున్న ప్రక్రియ. ప్రయాణికులకు భరోసా అదేం తెలియకుండా కొందరు పండుగ పేరుతో అన్ని సర్వీసుల్లో చార్జీలను పెంచినట్లు ఉద్దేశపూర్వకంగా సంస్థపై అసత్య ప్రచారం చేస్తున్నారని ఆర్టీసీ పేర్కొంది.ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సేవలను అందిస్తూ.ప్రతిరోజు లక్షలాది మందిని టీజీఎస్ఆర్టీసీ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేస్తోంది.సిబ్బంది నిబద్ధత,అంకితభావంతో విధులు నిర్వర్తించడం వల్లే లక్షలాది మంది నమ్మకాన్ని సంస్థ చూరగొంది.అలాంటి సంస్థపై కావాలని తప్పుడు ప్రచారం చేయడం ఏమాత్రం తగదని. టీజీఎస్ ఆర్టీసీ ప్రతిష కుభంగం కలిగించేలాచేస్తోన్న ఇలాంటి తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు యాజమాన్యం తెలిపింది. వాస్తవాలు తెలుసుకోకుండా.అబద్దపు ప్రచారాలను మానుకోవాలని హెచ్చరించింది.2014లో ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత, ఏపీఎస్ఆర్టీసీ నుండి విడిపోయి ప్రత్యేకంగా ఏర్పడింది.

# డబ్బులిచ్చి నాపై ట్రోలింగ్ చేయిస్తున్నారు: రష్మిక



**టాలీవుడ్,ఆగస్టు13:**ఇప్పటి డిజిటల్ యుగంలో సోషల్ మీడియా సెలబ్రిటీల జీవితంలో విడదీయరాని భాగంగా మారింది. సినిమా తారలు, ముఖ్యంగా హీరోయిన్స్ కి సోషల్ మీడియా వేదికగా క్రేజ్ ఎంతగానో ఉంటుంది. ఈ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా వారు అభిమానులతో నేరుగా మమేకమవుతారు, తమ ప్రాజెక్టులు, వ్యక్తిగత విషయాలు, ఫ్యాషన్ అప్‌డేట్స్ పంచుకుంటారు. అయితే, ఈ క్రేజ్ వెనుక ఒక చీకటి వైపు కూడా ఉంది. అదే ట్రోలింగ్.సోషల్ మీడియాలో హీరోయిన్స్‌పై వచ్చే ట్రోల్స్, విమర్శలు, వ్యక్తిగత దూషణలు చాలా సార్లు అవాంఛిత ఇబ్బందులను తెచ్చిపెడతాయి. ఏదైనా ఓపెన్ కామెంట్ చేసినా, వింతగా కనిపించే డ్రెస్సులు వేసినా, లేదా సింపుల్‌గా ఒక ఫోటో పోస్ట్ చేసినా,నెటిజన్స్‌లో కొంతమంది దానిని తప్పుగా అర్థం చేసుకుని పెద్ద ఇష్యూలా చూపిస్తారు. చాలాసార్లు హీరోయిన్స్ కి ఇవన్నీ ఉద్దేశపూర్వకంగానే జరుగుతాయి. కొంతమంది వ్యక్తులు కావాలనే వారిని టార్గెట్ చేసి విమర్శలు చేస్తుంటారు.టాలీవుడ్‌లో బలమైన స్థానం సంపాదించుకుంది.ఈ సమస్యపై స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న బహిరంగంగా స్పందించింది. కన్నడ చిత్ర పరిశ్రమ నుంచి తన ప్రస్థానం ప్రారంభించిన రష్మిక, తక్కువ కాలంలోనే తెలుగు, తమిళం, హిందీ సినిమాల్లో అగ్రశ్రేణి హీరోయిన్‌గా ఎదిగింది.గీత గోవిందం'డియర్ కామ్రేడ్",సరిలేరు నీకెవ్వరు" వంటి చిత్రాలతో టాలీవుడ్‌లో బలమైన స్థానం సంపాదించుకుంది.పుష్ప" ,పుష్ప 2" ద్వారా పాన్‌ఇండియా హీరోయిన్‌గా మరింత పేరు తెచ్చుకుంది.రష్మిక తెలిపిన ప్రకారం, తనపై వచ్చే ట్రోల్స్‌లో చాలావరకు ఉద్దేశపూర్వకమైనవే. కొందరు వ్యక్తులు, గుంపులు డబ్బులు తీసుకుని మరీ సోషల్ మీడియాలో తన గురించి నెగటివ్ పోస్టులు పెడుతున్నారని ఆమె వ్యాఖ్యానించింది. ఇలా కావాలనే తన ఇమేజ్ దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పింది.ఈ విషయాన్ని బహిరంగంగా చెప్పడం ద్వారా రష్మిక, ట్రోలింగ్ వెనుక ఉన్న ఆర్గనైజ్డ్ ప్రణాళికలుపై దృష్టిని ఆకర్షించింది.ట్రోలింగ్‌ల గురించి ఆవేదనను వ్యక్తం చేసింది.తెలుగు,తమిళ్,హిందీ భాషల్లో సినిమాలు చేసి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. తాజాగా రష్మిక తనపై జరుగుతున్న ట్రోలింగ్‌ల గురించి ఆవేదనను వ్యక్తం చేసింది. నేను అన్ని ఎమోషన్స్ ఉన్న అమ్మాయిని.కానీ అవన్నీ నేను బయట పెట్టడానికి ఇష్టపడను.అలా చేస్తే నేను కెమెరా కోసం చేశాను అని అంటున్నారు. నాపై ట్రోల్ చేయడానికి కొందరు డబ్బు కూడా ఇస్తున్నారు.నా ఎదుగుదలను కావాలనే అడ్డుకుంటున్నారు. బయట జనాలు క్రూరంగా ఎందుకు మారుతున్నారో అర్థం కావడం లేదు. ఇవన్నీ నన్ను బాధపెడుతున్నాయి. నాపై ప్రేమ చూపించకపోయిన పర్వాలేదు.. కానీ ప్రశాంతంగా ఉండండి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు రష్మిక మందన్న.

# ఉస్మానియా ఆసుపత్రి గోషామహల్ స్టేడియానికి తరలింపు



**హైదరాబాద్,ఆగస్టు13:** ఉస్మానియా జనరల్ ఆసుపత్రిని గోషామహల్ స్టేడియానికి తరలించే అంశంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది.ఈ వ్యవహారానికి సంబంధించిన పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది.గోషామహల్ స్టేడియంలో నూతన భవనం నిర్మించి ఉస్మానియా ఆసుపత్రిని అక్కడకి తరలించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ రాము అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు.స్టేడియానికి చెందిన స్థలాన్ని ఆసుపత్రికి బదలాయిస్తూ తీసుకున్న నిర్ణయం ఏకపక్షమని, ఇది పట్టణ ప్రాంతాల అభివృద్ధి చట్టాలకు విరుద్ధమని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు.స్టేడియంలో పాఠశాల ఉందని, విద్యార్థులకు చెందిన ఆటస్థలంలో ఆసుపత్రి నిర్మాణం సరికాదని పేర్కొన్నారు.ప్రస్తుతం మైదానం కూల్చివేత పనులు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను ఇతర పాఠశాలల్లో సర్దుబాటు చేసినట్లు అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి కోర్టుకు తెలిపారు.పేదలకు వైద్య సదుపాయం అందించడానికి ఆసుపత్రి నిర్మాణం జరుగుతోందని ఆయన అన్నారు. ఎంత స్థలంలో నిర్మాణం చేపడుతున్నారు? ఇంకా ఎంత ఖాళీ స్థలం ఉంది? వంటి పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కౌంటర్ దాఖలు చేయడానికి గడువు కావాలని ఏజీ కోరగా,అందుకు అనుమతిస్తూ తదుపరి విచారణను సెప్టెంబర్ 26కు వాయిదా వేసింది.

# దివ్యాంగుల పెన్షన్ ఆరు వేలకు పెంచి తీరుతాం



**హైదరాబాద్,ఆగస్టు12:** సిఎం రేవంత్రెడ్డి నేతృత్వంలో దివ్యాంగుల పెన్షన్ రూ.6వేలు కచ్చితంగా పెంచుతామని దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు.ఈమేరకు హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో స్థానిక సంస్థల్లో దివ్యాంగుల రిజర్వేషన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో దివ్యాంగుల హక్కులు సంక్షేమం,రాజకీయ అవకాశాలు పై రాష్ట్ర సదస్సు జరిగింది. చైర్మన్ వీరయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం,ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి చేసిందేమీ లేదని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్‌రూ.6 వేలకు పెంచకొంటే తాను పదవికి రాజీనామా చేస్తానని.కేంద్రం రూ.3వేలకు పెన్షన్ పెంచకొంటే తమరు పార్టీ పదవికి రాజీనామా చేసే దమ్ముందా అని బిజెపి నేతలకు సవాల్ విసిరారు.కేంద్ర ప్రభుత్వం 80 శాతం పైబడి అంగవైకల్యం ఉంటేనే దివ్యాంగులుగా గుర్తించి,20 వేల మందికి నెలకు రూ.300 చొప్పున పెన్షన్ ఇస్తున్నదని,కాంగ్రెస్ ప్రభుత్వం 40శాతం పైబడి అంగవైకల్యం ఉన్నదివ్యాంగులకు నెలకు రూ.4,016 పెన్షన్ ఇస్తున్నదని తెలిపారు.సమావేశంలో కమిటీ చైర్మన్ షఫీ,వైస్ చైర్మన్ ధ్యనంపల్లిమల్లికార్జున్,ఎన్పీఆర్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షులు తుడుం రాజేందర్తోపాటు వివిధ జిల్లాల నుంచి150 మందిదివ్యాంగులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్ పై విండీస్ ఘన విజయం..చిత్తుగా ఓడిన పాక్




**బ్రియన్‌లారా,ఆగస్టు13:** మూడు దశాబ్దాలకు పైగా సాగిన నిరీక్షణకు తెరదిస్తూ, వెస్టిండీస్ క్రికెట్ జట్టు పాకిస్థాన్‌పై వన్డే సిరీస్ విజయాన్ని అందుకుంది.1991 తర్వాత పాక్ జట్టుపై విండీస్ వన్డే సిరీస్ గెలవడం ఇదే తొలిసారి కావడం విశేషం.ట్రినిడాడ్‌లోని బ్రియన్ లారా క్రికెట్ స్టేడియంలో జరిగిన నిర్ణయాత్మక మూడో వన్డేలో 202 పరుగుల భారీ తేడాతో గెలిచి,సిరీస్‌ను 21 తేడాతో కైవసం చేసుకుంది.ఈ విజయానికి కెప్టెన్ షాయ్ హోప్ అద్భుత శతకంతో,యువ పేసర్ జేడెన్ సీల్స్ నిప్పులు చెరిగే బౌలింగ్‌తో ప్రధాన కారణమయ్యారు. హోప్ 120 నాటౌట్ చేసి, తన వన్డే కెరీర్‌లో 18వ శతకాన్ని సాధించాడు. సీల్స్ 10 ఓవర్లలో 18 పరుగులకే 6 వికెట్లు పడగొట్టి పాక్ బ్యాటింగ్‌ను కుప్పకూల్చాడు.మ్యాచ్‌లో తొలుత టాస్ గెలిచిన పాకిస్థాన్ బౌలింగ్ ఎంచుకుంది.విండీస్‌కు ఆరంభంలోనే షాక్ ఇచ్చిన పాక్ బౌలర్లు, నసీమ్ షా బ్రాండన్ కింగ్ (5)ను పెవిలియన్ చేర్చగా,మరికొంత సేపటికి మరో వికెట్ కోల్పోయింది. స్కోరు బోర్డుపై ఒత్తిడి పెరిగిన సమయంలో,కెప్టెన్ షాయ్ హోప్ క్రీజులో నిలబడి ఇన్నింగ్స్‌ను స్థిరపరిచాడు.పాకిస్థాన్ జట్టు ఆరంభం నుంచే కష్టాల్లో పడింది హోప్‌కు తోడుగా ఎవిన్ లూయిస్ (37), రోస్టన్ చేజ్ (36)లు మద్దతు ఇచ్చారు. ఈ భాగస్వామ్యాలు విండీస్ స్కోరును బలపరిచాయి. చివర్లో, జస్టిన్ గ్రీవ్స్ (43 నాటౌట్)తో కలిసి హోప్ ఏడో వికెట్‌కు అజేయంగా 110 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేశాడు.ఈ జోడీ ఆట తీరును పూర్తిగా మార్చేసింది.294 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ జట్టు ఆరంభం నుంచే కష్టాల్లో పడింది. జేడెన్ సీల్స్ వేగానికి పాక్ టాప్ ఆర్డర్ పూర్తిగా లొంగిపోయింది. ఒకదాని వెంట ఒకటి వికెట్లు కోల్పోతూ,పాక్ జట్టు పతనం చెందింది. మధ్యమధ్యలో కొంత ప్రతిఘటన కనిపించినా,అది ఎక్కువసేపు నిలవలేదు.చివరికి 30.2 ఓవర్లలో 92 పరుగులకే ఆలౌట్ అయింది.295 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ బ్యాటింగ్ లైనప్, పేసర్ జేడెన్ సీల్స్ ధాటికి పేకమేడలా కూలిపోయింది.పాకిస్థాన్‌పై అత్యుత్తమ ప్రదర్శన కావడం విశేషం కొత్త బంతితో విధ్వంసం సృష్టించిన సీల్స్, పాక్ టాప్ ఆర్డర్‌ను కకావికలం చేశాడు. కేవలం 23 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పాకిస్థాన్ పీకల్లోతు కష్టాల్లో పడింది. సల్మాన్ అలీ ఆఘా (30) ఒక్కడే కాసేపు ప్రతిఘటించినా, మిగతా బ్యాటర్లు చేతులెత్తేశారు. దీంతో పాకిస్థాన్ జట్టు 29.2 ఓవర్లలో కేవలం 92 పరుగులకే చాపచుట్టేసింది. సీల్స్ తన కెరీర్‌లోనే అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి 7.2 ఓవర్లలో 18 పరుగులిచ్చి 6 వికెట్లు పడగొట్టాడు.



# ఈడీ విచారణకు హాజరైన సురేశ్ రైనా

**న్యూఢిల్లీ,ఆగస్టు 13:** ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ప్రమోషన్,మనీ లాండరింగ్ ఆరోపణలపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ దర్యాప్తును వేగవంతం చేసింది.ఈ కేసులో తాజాగా భారత మాజీ క్రికెటర్ సురేశ్ రైనా విచారణకు హాజరయ్యారు. ఇవాళ ఉదయం ఢిల్లీలోని ఈడీ కార్యాలయానికి రైనా హాజరై,అధికారుల ముందు విచారణలో పాల్గొన్నారు.ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ద్వారా దేశ వ్యాప్తంగా కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయని,ఈ వ్యాపారంలో పలువురు సినీ,క్రీడా ప్రముఖులు ప్రమోషన్ల ద్వారా భాగస్వామ్యం అయ్యారనే అనుమానాల పైఈడీసుదీర్ఘంగా దర్యాప్తు చేస్తోంది.ఈ క్రమంలో సురేశ్ రైనా పేరు కూడా వెలుగులోకి వచ్చింది.రైనాఒక ఆన్‌లైన్ గేమింగ్/బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌లో పాల్గొన్నట్లు ఆరోపణలు ఉన్నాయి.మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద కేంద్ర దర్యాప్తు సంస్థ అతని వాంగ్మూలాన్ని నమోదు చేయనున్నది. అనే యాప్‌కు సంబంధించిన అక్రమ బెట్టింగ్ కేసులో బుధవారం విచారణకు హాజరు కావాలంటూ సురేశ్ రైనాకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు జారీచేసిన విషయం తెలిసిందే. పెట్టుబడిదారులను అక్రమబెట్టింగ్ యాప్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.ఈడీ ఆదేశాల మేరకు సురేశ్‌రైనా ఇవాళ విచారణకు హాజరయ్యారు.అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన కేసులను ఈడీ దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే.బెట్టింగ్ యాప్స్ చాలా మంది వ్యక్తులతో పాటు పెట్టుబడిదారులను రూ.కోట్లల్లో మోసం చేయడంతో పాటు భారీమొత్తం లోపన్ను ఎగవేసినట్లు ఆరోపణలున్నాయి.సురేశ్ రైనా టీమిండియా మాజీ ప్లేయర్.ఇప్పటి వరకు టీమిండియా తరఫున 322 అంతర్జాతీయ మ్యాచులు ఆడి దాదాపు 8వేల పరుగులు చేశాడు. మూడు ఫార్మాట్లలో సెంచరీ చేసిన తొలిభారతీయ క్రికెటర్ రైనా.ఐపీఎల్‌లోనూ సీఎస్‌కే తరఫున ఆడాడు.ఐపీఎల్ రైనా కెరీర్‌అద్భుతంగా ఉంది.205 మ్యాచ్‌ల్లో 5,528 పరుగులు చేశాడు.నాలుగు సార్లు సీఎస్‌కేను చాంపియన్‌గా నిలబెట్టడంలో కీలకపాత్ర పోషించాడు.

## రాజస్థాన్ లో ఘోర రోడ్డు ప్రమాదం

తాజాగా రాజస్థాన్‌లో జరిగిన ఘోరరోడ్డు ప్రమాదంలో 11మంది స్పాట్లోనే మరణించారు.ఈసంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.రాజస్థాన్‌లోని దౌసా జిల్లాలో బుధవారం తెల్లవవారుజామున ప్యాసింజర్ పికప్‌వ్యాన్ ట్రక్కును టీకొట్టినట్లు పోలీసులు తెలిపారు.ఈ ప్రమాదంలో ఏడుగురు పిల్లలు సహా 11మంది మరణించారని అధికారులు చెప్పారు. మరో 9 మంది తీవ్రంగా గాయపడ్డారు.సమాచారంఅందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించారు.వీరిలో ఇద్దరిపరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు చెప్పారు.తెలవారుజామున 4గంటల ప్రాంతంలోఈప్రమాదం జరిగిందని దౌసా పోలీసు సూపరింటెండెంట్ సాగర్ తెలిపారు.

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి




DOWNLOAD